క్లుప్తంగా

ఇనాం భూములకు వేలం

తానూరు: మండల కేంద్రంలో ఉన్న ఇనాం భూములను ఏడాది పాటు సాగు చేసేందుకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం తహసీల్దార్ వెంకటరమణ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. తానూరు గ్రామ శివారులో 37వ సర్వేనంబరులో 19.6 ఎకరాల భూమికి వేలంపాటలో రూ.2.77 లక్షలు, 67వ సర్వే నంబర్‌లో 92.17 ఎకరాలకు రూ.40 వేలు, 191వ సర్వేనంబర్‌లో 54.12 ఎకరాలకు రూ.3.60 లక్షలు వేలంపాటలో ధర నిర్ణయించారు. వేలంలో 165.35 ఎకరాలకు రూ.6.47 లక్షల ఆదాయం సమకూరిందని తహసీల్దార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ గంగాధర్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

‘నాయీబ్రాహ్మణ బంధు’ ప్రకటించాలి

మామడ: ప్రభుత్వం నాయీ బ్రాహ్మణబంధు ప్రకటించి తమను ఆదుకోవాలని నాయీ బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు సిరికొండ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నాయీ బ్రాహ్మణ సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఐక్యంగా ఉండి అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, గౌరవ అధ్యక్షుడు దశరథ్, శ్రీనివాస్, సురేశ్, కిష్టయ్య, రమేశ్, రాకేశ్, నర్సయ్య, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పరిశీలన

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లా కేంద్రంలో చేపట్టిన అభివృద్ధి పనులను మంగళవారం మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ పరిశీలించారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం, డాక్టర్స్ లైన్, గాజులపేట్ చౌరస్తా వరకు ఫుట్‌పాత్ నిర్మాణ పనులు రూ.2 కోట్లతో చేపట్టినట్లు వారు తెలిపారు. కమిషనర్ సీవీఎన్ రాజు, డీఈ నాగేశ్వరరావు, ఏఈ హరిభువన్ పాల్గొన్నారు.

రాగిజావ పంపిణీ

నిర్మల్‌రూరల్:సోన్ మండలంలోని కడ్తాల్ ఉన్నత పాఠశాలలో వేసవి క్రీడా శిబిరం పాల్గొంటున్న విద్యార్థులకు గ్రామానికే చెందిన అంకం రాజు–నవ్య దంపతులు రాగిజావ పంపిణీ చేశారు. వ్యాయామ ఉపాధ్యాయురాలు వెన్నెల, విజయసాగర్ పాల్గొన్నారు.

వెదజల్లే విధానంతో లాభాలు

ముథోల్: వెదజల్లే విధానం సాగుతో పెట్టుబడులు తగ్గి లాభాలు ఉంటాయని ఏఈవో ప్రవీణ్ అన్నారు. ముథోల్‌లో సంజయ్ అనే రైతు వెదజల్లే పద్ధతిలో సాగు చేసిన వరి పంటను పరిశీలించి మాట్లాడారు. ఈ పద్ధతి ద్వారా ఎకరాకు రూ.10వేల వరకు పెట్టుబడి తగ్గుతుందని.. రైతులు దృష్టి సారించాలని సూచించారు.

పరీక్షల్లో తప్పితే అధైర్యపడొద్దు

కడెం: పరీక్ష ఫలితాలు విద్యార్థుల జీవితాన్ని నిర్దేశించేవి కావని జననీ జన్మభూమి స్టూడెంట్స్ సూసైడ్స్ అండ్ క్రైమ్స్ ఎరాడికేషన్ సొసైటీ వ్యవస్థాపకుడు కొమురవెల్లి భూమేశ్ ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. పరీక్ష ఫెయిల్ అయినా, తక్కువ మార్కులు వచ్చినా అధైర్య పడొద్దని విద్యార్థులకు సూచించారు. ఆశవాహ దృక్పథంతో మరో ప్రయత్నానికి సిద్ధం కావాలన్నారు.

ముగిసిన ఎల్లమ్మ పట్నాలు



పూజలు చేస్తున్న నాయకులు

కడెం: మండలంలోని ధర్మాజీపేట్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ పట్నాలు మంగళవారం ముగిశాయి. ఈ సందర్భంగా రేణుక ఎల్లమ్మకు గ్రామస్తులు బోనం సమర్పించారు. ఎల్లమ్మతల్లి కల్యాణం, బలిపూజ నిర్వహించారు. భక్తుల పూనకాలు, బైండ్లోళ్ల నృత్యాలతో గ్రామంలో సందడి నెలకొంది. మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్, బీఆర్‌ఎస్ నాయకులు భుక్యా జాన్సన్ నాయక్, బాదవత్ పూర్ణచందర్ , బీజేపీ నాయకుడు రావుల రాంనాథ్, పెంబి జెడ్పీటీసీ జానుబాయి అమ్మవారిని దర్శించుకున్నారు.

ఎస్‌ఆర్ విద్యార్థినికి స్టేట్ ఫస్ట్ ర్యాంక్



దేశెట్టి శ్రేష్ఠ

నిర్మల్‌రూరల్: జిల్లా కేంద్రంలోని ఎస్‌ఆర్ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థిని దేశెట్టి శ్రేష్ఠ ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో 467 మార్కులు పొంది స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించినట్లు కళాశాల యాజమాన్యం ప్రకటించింది. జిల్లా కేంద్రంలోని ఆదర్శనగర్‌కు చెందిన శ్రేష్ఠ చదువులో చిన్నతనం నుంచి చురుకుగా ఉంటుంది. తండ్రి రాజు కార్పెంటర్‌గా పని చేస్తున్నాడు. కళాశాల చైర్మన్ వరదరెడ్డి, సీఈవో సంతోశ్‌రెడ్డి అభినందించారు.

ధ్యానంతో ఆరోగ్యం

ఖానాపూర్: మానసిక, శారీరక ఆరోగ్యానికి ధ్యానం దోహదపడుతుందని విపశ్యన అంతర్జాతీయ ధ్యాన కేంద్రం వక్త హరీశ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ గిరిజన బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు హాజరై మాట్లాడారు. మధుకర్, నర్సారెడ్డి, సాయిప్రసాద్ ఉన్నారు.

ఇంటర్ ఫలితాల్లో అదరగొట్టారు

- కార్పొరేట్‌కు ధీటుగా ప్రతిభ కనబర్చిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు



ఆకాంక్ష, 466 సాగరిక,466 యోగిత,986

నిర్మల్‌రూరల్: జిల్లా కేంద్రంలోని సోఫీనగర్ గురుకుల బాలికల కళాశాల విద్యార్థినులు ప్రతిభ చాటారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 470 మార్కులకు గాను ఆర్.ఆకాంక్ష 466, యస్.సాగరిక 466, ఎం.చరణ్య 465, బైపీసీలో 440 మార్కులకు గాను జి.ఉమ 434, బి.సంస్కృత 433, జె.రవీనా 433, ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు గాను జి.స్రవంతి 986, యం.యోగిత 986, పి.ధనుష్క 983, వి.స్వాతి 983, బైపీసీలో ఎ.గంగామణి 982, బి.జ్యోతి 982, పి.స్రవంతి 978, టి.ప్రియలక్ష్మి 947 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో 99 శాతం, ద్వితీయ సంవత్సరంలో 95 శాతం సాధించారని ప్రిన్సిపాల్ గంగాశంకర్ తెలిపారు.

నర్సాపూర్ కేజీబీవీలో..



కె.రచన, 461 మౌనిక, 414 ఎం.శిరీష 965



ఓ.శిరీష, 973

నర్సాపూర్(జి): మండల కేంద్రంలోని కేజీబీవీ కళాశాల విద్యార్థినులు ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటారు. ప్రథమ సంవత్సరంలో 77 మంది విద్యార్థినులు పరీక్షలు రాయగా వందశాతం, ద్వితీయ సంవత్సరంలో 93 మంది పరీక్షలు రాయగా 92 మంది ఉత్తీర్ణులై 98.93 శాతం ఫలితాలు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో కె.రచన 461 మార్కులు, బైపీసీలో బి.మౌనిక 414 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు. ద్వితీయ సంవత్సరంలో ఎం.శిరీష ఎంపీసీలో 965 మార్కులు, ఓ.శిరీష బైపీసీలో 973 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు. వీరిని ఎస్‌ఓ సునిత, తదితరులు అభినందించారు.

లోకేశ్వరంలో..



అంకిత, 927 దీపిక,897 మనీషా, 417

లోకేశ్వరం: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 63శాతం, ద్వితీయ సంవత్సరంలో 84 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ తుకారం తెలిపారు. మొదటి సంవత్సరంలో 113 మంది పరీక్షలు రాయగా 71 మంది, ద్వితీయ సంవత్సరంలో 143 మంది పరీక్షలు రాయగా 120 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీలో మనీషా 417, భూమబాయి 365, బైపీసీలో ప్రవళిక 345, సాగర 345 మార్కులు, ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో దీపిక 897, సృజన్ 859 మార్కులు, బైపీసీలో అంకితకు 929, ప్రవళికు 920, సీఈసీలో సాద్విక్ 647, రాజారాజేశ్వరి 640 మార్కులు సాధించారు.

భైంసాలో..

భైంసాటౌన్: ఇంటర్ ఫలితాల్లో బాలికలే పైచేయి సాధించారు. భైంసా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉర్దూ మీడియంలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో జవేరియా ఫిర్దోస్‌నబా 990, బైపీసీలో ఉసెరా తహరీన్ 953 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో అదీబా నాజ్ 462, జుబియా ఫిర్దోస్ 422 మార్కులు సాధించారు. తెలుగు మీడియం ద్వితీయ సంవత్సరం బైపీసీలో సాత్విక 875, ప్రథమ సంవత్సరంలో దీక్ష 384 సాధించారు. ద్వితీయ సంవత్సరం హెచ్‌ఈసీలో మౌనిక 906, ప్రథమ సంవత్సరంలో సుజాత 437 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ జుఫిషాన్ సుల్తానా వెల్లడించారు.
కస్తూర్బాలో ప్రథమ సంవత్సరంలో 90 శాతం, ద్వితీయ సంవత్సరంలో 93శాతం ఉత్తీర్ణత సాధించారు. బైపీసీలో స్రవంతి 935 మార్కులు సాధించగా, ప్రథమ సంవత్సరం ఎంపీసీలో సానిక 438, బైపీసీలో సోని 404 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ స్వప్న తెలిపారు.

మామడలో..

మామడ: మండల కేంద్రంలోని కేజీబీవీలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 92శాతం, ద్వితీయ సంవత్సరంలో 88శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీహెచ్‌డబ్ల్యూలో సౌజన్య 964, సీఈసీలో శిరీష 859 మార్కులు సాధించింది. మొదటి సంవత్సరంలో సీఈసీలో అక్షిత 451, ఎంపీహెచ్‌డబ్ల్యూలో సృజన 469 మార్కులు సాధించారు.

తానూరులో..



జ్యోతి, 459 గంగాధర్,940

తానూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మంగళవారం విడుదలైన ఇంటర్ పరీక్షా ఫలితాల్లో సత్తా చాటారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 81శాతం, ద్వితీయ సంవత్సరంలో 90 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో పి.జ్యోతి 459, సీఈసీలో డి.గంగాధర్ 940 మార్కులు సాధించారు.

ముథోల్‌లో వందశాతం..



సింధు, 913 రనిత, 943

ముథోల్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో వందశాతం, ప్రథమ సంవత్సరంలో 94 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ రఫివోద్దీన్ తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఆకాశ్ 966, బైపీసీలో అఖిల్ 956 మార్కులు సాధించారు. గిరిజన బాలికల పాఠశాలలో ఎంపీసీలో ఆర్.సింధు 913, బైపీసీలో రనితబాయి 943 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారని ప్రిన్సిపాల్ పద్మ తెలిపారు. మైనార్టీ బాలికల పాఠశాలలోఎంపీసీలో వందశాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ అర్జుమాన్ తెలిపారు. కేజీబీవీలో 84.37శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ పరత్‌బేగం పేర్కొన్నారు, గిర్వాణీ కళాశాలలో 75శాతం ఉత్తీర్ణత సాధించారు.

సారంగపూర్‌లో..



మౌనిక, 402 జి.మానస, 424

సారంగపూర్: మండలంలోని జామ్ కేజీబీవీలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 88మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 84 మంది ఉత్తీర్ణత సాధించగా 95.45శాతం, ద్వితీయ సంవత్సరంలో 63 మంది పరీక్షలు రాయగా వందశాతం ఉత్తీర్ణత సాధించారని కళాశాల ప్రత్యేకాధికారిణి అన్నపూర్ణ తెలిపారు. ప్రథమ సంవత్సరం బైపీసీలో మౌనిక 402 మార్కులు, ఎంపీసీలో జి.మానస 424 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు.
సారంగపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 178 మంది పరీక్షలు రాయగా 146మంది.. ద్వితీయ సంవత్సరంలో 162 మంది పరీక్షలకు హాజరు కాగా 137మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ మారుతి తెలిపారు.

లక్ష్మణచాంద మండలంలో..



సాయికీర్తి, 930 స్నేహ,935 సంధ్య, 937

లక్ష్మణచాంద: మండల కేంద్రంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో నడుస్తున్న సహకార జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీలో బి.భీమలక్ష్మి 379, బైపీసీలో అమూల్య 307, రాణి 306 మార్కులు, ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో సాయికీర్తి 930, బైపీసీలో రేణిశ్రియ 929 మార్కులు, హెచ్‌ఈసీ విభాగంలో శివప్రసాద్ 717 మార్కులు సాధించినట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కిష్టయ్య తెలిపారు.
మండల కేంద్రంలోని కేజీబీవీలో ఎంపీసీలో రాధిక 438, బైపీసీలో రక్షిత 430, ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో స్నేహ 937, బైపీసీలో సంధ్య 935 మార్కులు సాధించినట్లు ఎస్‌వో సవిత తెలిపారు.
రాచాపూర్‌లోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో మనోజ్ 974, బైపీసీలో రాజేశ్ 961 మార్కులు, మొదటి సంవత్సరంలో ఎంపీసీలో రాజశేఖర్ 449, బైపీసీలో అనిల్‌కుమార్ 359 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ సంతోశ్‌కుమార్ తెలిపారు.

కడెం మండలంలో..



ఎం.రక్షిత 984 జి.గౌతమి, 982 అపర్ణ, 958

కడెం: మండలంలోని నచ్చన్‌ఎల్లాపూర్ గురుకుల కళాశాల విద్యార్థులు ఇంటర్‌లో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరంలో 79 మంది, ద్వితీయ సంవత్సరంలో 76 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ సత్యనారాయణరెడ్డి తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఎం.రక్షిత 984 మార్కులు, జి.గౌతమి 982 మార్కులు సాధించారు. మండల కేంద్రంలోని కేజీబీవీలో ప్రథమ సంవత్సరంలో 63 మందికి గాను 59 మంది, ద్వితీయ సంవత్సరంలో 65 మందికి గాను ఉత్తీర్ణత సాధించినట్లు ఎస్‌వో విమల పేర్కొన్నారు. ప్రథమ సంవత్సరం ఎంపీహెచ్‌డబ్ల్యూలో పుష్పలత 486 మార్కులు, ద్వితీయ సంవత్సరంలో అపర్ణ 958 సాధించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో 86 శాతం, ద్వితీయ సంవత్సరం 94 శాతం ఫలితాలు వచ్చాయి.

కుంటాలలో



నవ్య, 977 పల్లవి, 956

కుంటాల: స్థానిక ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌ప్రసాద్ తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో నవ్య 977, బైపీపీలో పల్లవి 956, ఎంఈసీలో రమ 936, సీఈసీలో వర్ష 919 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరంలో బైపీసీలో సౌమ్య 419, ఎంపీసీలో అంకిత 459, సీఈసీలో రిషిత 440, ఎంఈసీలో శివనందిని 472 మార్కులు సాధించారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన

నర్సాపూర్(జి): జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మంగళవారం ఉపాధి కూలీలకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు, కంటి వెలుగు, వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కళాకారులు తోట లక్ష్మణ్ కె.రఘునాథ్, సుదర్శన్, సుధాకర్ స్వామి, జితేందర్, తస్లీమా, మాధవి, రమేశ్, రాజు, నాగరాజు పాల్గొన్నారు.

పోటీలు విజయవంతం చేయాలి

కుంటాల: ఈనెల 15 నుంచి 17వరకు నిర్వహించే సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని ఎంపీపీ అప్క గజ్జారాంయాదవ్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బంది, కారోబార్లతో నిర్వహించిన సమీక్షలో మాట్లాడారు. పోటీల నిర్వహనకు తన వంతుగా రూ.10వేలు ప్రకటించారు. తహసీల్దార్ ఎంఏ కలీం, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, సర్పంచ్ ఆనంద్‌రావుపటేల్, పీడీ ఎంఏ ముఖీం తదితరులు ఉన్నారు.

క్రీడా మైదానం పరిశీలన

కడెం: ఈనెల 15 నుంచి17 వరకు నిర్వహించే సీఎం కప్ క్రీడల కోసం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల మైదానాన్ని సిద్ధం చేశారు. మంగళవారం మైదానంలో ఏర్పాట్లను ఇన్‌చార్జి తహసీల్దార్ చిన్నయ్య, ఎంపీపీ అలెగ్జాండర్ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పీడీ గంటా క్రాంతి, నాయకులు దాసునాయక్, గౌసొద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

‘సౌకర్యాల కల్పనలో విఫలం’

తానూరు: కేసీఆర్ తొమ్మిది ఏళ్ల పాలనలో పల్లెల్లో ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలం అయ్యారని బీజేపీ నాయకులు మోహన్‌రావ్ పటేల్ ఆరోపించారు. మంగళవారం మండలంలోని కల్యాణి గ్రామంలో పల్లెపల్లెకు బీజేపీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తానూరు మండలంలోని సరిహద్దు గ్రామాల్లో నేటికి తాగునీరు, వైద్యం, విద్య అందడం లేదన్నారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించి కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేశారు. కార్యక్రమంలో ముథోల్ మాజీ ఎంపీపీ సుభాశ్‌పటేల్, జ్ఞానేశ్వర్, రమేశ్ పటేల్, ఆయా గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

‘ఆరె మరాఠాలను ఓబీసీలో చేర్చాలి’

భైంసాటౌన్: ఆరె మరాఠాలను ఓబీసీలో చేర్చాలని ఓబీసీ సంఘం ముథోల్ నాయకులు పలువురు ఎన్‌సీబీసీ(నేషనల్ కమిషన్ ఫర్ బ్యాక్‌వార్డ్ క్లాసెస్) చైర్మన్ హన్సరాజ్‌ను కోరారు. హైదరాబాద్‌లో మంగళవారం ఈ మేరకు వారిని కలిసి విన్నవించారు. ఆరె మరాఠాలకు రిజర్వేషన్ కల్పించాలని కోరారు. ఓబీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివాజీ పటేల్. ఉపాధ్యక్షుడు కిషోర్ దేశాయ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు జెకె పటేల్, వెంకట్రావు పటేల్, భోజారాం పాటిల్, ఆనంద్‌రావు పటేల్ తదితరులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

కుంటాల: మండలంలోని కల్లూర్‌లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ సట్ల గజ్జారాం ప్రారంభించారు. కార్యక్రమంలో లక్ష్మణ్‌పటేల్, రమణాగౌడ్, పసుల నవీన్, సునీల్‌రెడ్డి, రజనీకాంత్, దత్తు, పురుషోత్తం, మల్లేశ్‌గౌడ్, సీఈవో నాగభూషణం, ఏఈవో గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న కొనుగోళ్లు పరిశీలన

నర్సాపూర్(జి): మండలంలోని గొల్లమాడ గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం తహసీల్దార్ శ్రీకాంత్ పరిశీలించారు. కొనుగోళ్లలో వేగం పెంచాలని నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం గ్రామంలో బీఎల్‌వోలు నిర్వహిస్తున్న ఓటరు నమోదు ప్రక్రియ, ఇంటింటి సర్వేను తహసీల్దార్ పరిశీలించారు. ఇంటి నంబర్, ఇతర వివరాలు తప్పుగా ఉంటే ఫారం నెం.8 ద్వారా సరి చేయాలని బీఎల్‌వోకు సూచించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ పాపెన్ రాజేశ్వర్, ఆర్‌ఐ వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.

‘కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలి’

ఖానాపూర్: అన్ని వర్గాల ప్రజల దోపిడే లక్ష్యంగా పని చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి బన్సీలాల్ రాథోడ్ అన్నారు. మంగళవారం స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ భరోసా సభకు బీఎస్పీ జాతీయాధ్యక్షురాలు మాయావతి హాజరై గడీల పాలనకు చరమగీతం పాడతామని ప్రజలకు భరోసా కల్పించారని పేర్కొన్నారు. బహుజన రాజ్యంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ నాయకత్వంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా జరిగే ఉద్యమానికి ప్రజలంతా కలిసి రావాలని కోరారు. కార్యక్రమంలో సోషల్ మీడియా ఇన్‌చార్జి శశి తదితరులు ఉన్నారు.



గాలిదుమారం..

జిల్లా కేంద్రంలో మంగళవారం భానుడు భగ్గుమన్నాడు. దీంతో వేడి, ఉక్కపోతతో మధ్యాహ్నం వరకు జనం ఇబ్బంది పడ్డారు. సాయంత్రానికి ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఆకాశం మేఘావృతమై ఈదురుగాలులు వీచాయి. దీంతో రోడ్లపై దుమ్ము లేవడంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. కలెక్టరేట్ ఎదుట దీక్ష చేస్తున్న జేపీఎస్‌ల టెంట్లలోకి దుమ్ము చేరింది. ఫ్లెక్సీలు ఊడిపోయాయి. పట్టణంలోని డివైడర్ల మధ్యలో ఉన్న చెట్ల కొమ్మలను మున్సిపల్ సిబ్బంది ఐదు రోజుల కిందట నరికివేశారు. వాటిని అక్కడే వదిలేయడంతో మంగళవారం వీచిన గాలికి అవి రోడ్లపైకి కొట్టుకువచ్చాయి.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్

క్రీడా శిబిరాలు సందర్శన

ఖానాపూర్: పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో వేసవి క్రీడా శిబిరాలను మండల ఇన్‌చార్జి ఎ.రవీందర్‌గౌడ్ సందర్శించారు. విద్యార్థులు విధిగా కేంద్రాలకు వచ్చేలా దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఆయా కేంద్రాల ఇన్‌చార్జులు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

నిర్మల్‌చైన్‌గేట్: నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రి ఆర్‌ఎంవో డా.వేణుగోపాలకృష్ణ కూతురు సుహాసిని పుట్టినరోజు వేడుకలు జిల్లా ఆస్పత్రిలో డయాలసిస్ రోగుల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డయాలసిస్ విభాగం సూపర్‌వైజర్ సాయి, బ్లడ్ బాంక్ పీఆర్‌ఓ రాకేశ్, రంజిత్, ధరాంసింగ్, రాము, వినోద్, ప్రవీణ్ పాల్గొన్నారు.

కంటివెలుగు సద్వినియోగం చేసుకోవాలి

ఖానాపూర్: పట్టణంలోని సుభాశ్‌నగర్ కాలనీలో కంటివెలుగు శిబిరాన్ని మున్సిపల్ కమిషనర్ రత్నాకర్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్ర నిర్వహణ, కంటి పరీక్షల కోసం వచ్చిన వారి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది సలేహా బేగం, నిఖిత, పద్మ, రాఘువేందర్ తదితరులు ఉన్నారు.

కంటి సమస్యలపై అవగాహన

లోకేశ్వరం: కంటి సమస్యలు తలెత్తితే నిర్లక్ష్యంగా ఉండకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని ముథోల్ ఎల్వీప్రసాద్ కంటి ఆస్పత్రి కోఆర్డినేటర్ సాయన్న అన్నారు. మంగళవారం మండలంలోని రాయపూర్‌కాండ్లీలో ముథోల్ ఎల్వీప్రసాద్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో సైట్ ఫర్ ఆల్(అందరికి మంచి దృష్టి) కార్యక్రమం నిర్వహించారు. కంటి సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. సర్పంచ్ పోసాని, ప్రాజెక్టు మేనేజర్ పల్లవి దీక్షిత్, గ్రామస్తులు నాలం గంగాధర్, వీడీసీ చైర్మన్ రమేశ్, వైద్య సిబ్బంది ఓంప్రకాశ్, బాబురావ్, శ్రీధర్ ఉన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే దేశాభివృద్ధి

పెంబి: బీఆర్‌తోనే దేశాభివృద్ధి సాధ్యమని ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ నాయకుడు భుక్యా జాన్సన్ నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంతోపాటు నాగాపూర్, మందపల్లి గ్రామాల్లో పర్యటించారు. మందపల్లిలో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందించారు.

పొదుపు అలవర్చుకోవాలి

కుంటాల: ఖాతాదారులు పొదుపు అలవర్చుకుంటేనే ఆర్థిక అభివృద్ధి చెందుతారని టీజీబీ మేనేజర్ రాంచంద్రకుమార్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కల్లూర్‌లో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. క్రాప్ లోన్ ఏడాది లోపు రెన్యూవల్ చేసుకుంటే కేంద్ర ప్రభుత్వం నుంచి మూడు శాతం వడ్డీ మాఫీ లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ పృథ్వీ, క్యాషియర్లు చైతన్య, రమ్య, ఖాతాదారులు పాల్గొన్నారు.

‘ఉపాధి కూలి రూ.600కు పెంచాలి’

ముథోల్: ఉపాధిహామీ కూలీలకు రోజు అందించే కూలి రూ.600కు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గైని మురళీమోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని ఎడ్‌బిడ్ గ్రామంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు తగ్గించి ఉపాధిహామీ పథకంపై వివక్ష చూపుతుందన్నారు. దీంతో కూలీలు నష్టపోతున్నారని అన్నారు. ప్రభుత్వం కేవలం రూ.272 మాత్రమే కూలి చెల్లిస్తుందని.. అందులో కూలీకి దక్కేది కేవలం రూ.150 నుంచి రూ.200లు మాత్రమేన్నారు. పని ప్రదేశంలో సౌకర్యాలు సమకూర్చడంతోపాటు పనిముట్లు అందించాలన్నారు. వికలాంగులకు సైతం పని కల్పించాలని కోరారు. లేకుంటే భృతి చెల్లించాలన్నారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు, కూలీలు పాల్గొన్నారు.

ఫలితాల్లో ‘వశిష్ఠ’ జయకేతనం



విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు

నిర్మల్‌రూరల్: జిల్లా కేంద్రంలోని వశిష్ఠ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో స్మైలిత, శ్రేష్ఠ 971 మార్కులు, ఎం.ప్రహర్ష, కె.లావణ్య 960, ప్రథమ సంవత్సరం ఎంపీసీలో అమృత వర్షిణి 459 మార్కులు, బైపీసీలో నిగర్ మహెక్ 433, నాగలక్ష్మి 427 మార్కులు సాధించారు. వీరిని విద్యాసంస్థల చైర్మన్ వి.సత్యనారాయణగౌడ్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అఖిలేశ్ కుమార్ సింగ్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.మహేశ్, అధ్యాపకులు అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో ‘దీక్ష’ ప్రభంజనం

నిర్మల్‌రూరల్: జిల్లా కేంద్రంలోని దీక్ష కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో కె.అనూష 985, డి.జాహ్నవి 985, డి.శ్రీజ 984, కె.వినయ్ 981, సీహెచ్.రిషిత 980, మావియ తస్నీన్ 978 మార్కులు సాధించారు. బైపీసీలో జి.వినాయక్ 987, బి.గీతిక 981, పి.శుభశ్రీ 976, ఎల్.యశస్వి 973 మార్కులు సాధించారు. ఎంఈసీలో జి.భావన 983, సాయికుమార్ 949 మార్కులు సాధించారు. సీఈసీలో ఇక్ర నాహిన్ 964, మల్పాని సాక్షి 950, ఎ.సాయికుమార్ 949 మార్కులు సాధించారు.

ప్రథమ సంవత్సరంలో..
ఎంపీసీలో శాఫినా ఖానం 463 మార్కులతో ప్రతిభ చాటగా శ్రావణి 460, పి.శివకష్ణ 456, సీహెచ్. జ్ఞానేశ్వర్ 456, దేవ్ సన 447 మార్కులతో టాపర్లుగా నిలిచారు. బైపీసీలో రాథోడ్ సుమిత్ 430, రింశ తహరీమ్ 429, డి.శ్రీకాంత్ 426, జి.రిశంక 421, షేక్ సానియా మెహిన్ 420 మార్కులు సాధించారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్.వెంకట్ రెడ్డి, సూపరింటెండెంట్ ప్రమోదరావు, వైస్ ప్రిన్సిపాల్ శ్రావణ్‌కుమార్, ప్రవీణ్ పాటిల్, అధ్యాపకులు అభినందించారు.

వీవోఏల సమ్మె

భైంసారూరల్: భైంసా మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో కొనసాగుతున్న వీవోఏల సమ్మె 21వ రోజుకు చేరింది. మంగళవారం భైంసా, లోకేశ్వరం, కుంటాల మండలాల వీవోఏలు సమ్మెలో పాల్గొన్నారు. ప్రభుత్వం తమకు కనీస వేతనాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.